క్లుప్తంగా

29న తైబజార్ వేలం

కొల్లాపూర్: పట్టణంలో తైబజార్ వసూలు కోసం ఈనెల 29వ తేదీన వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు 27వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు రూ.2.5లక్షలు డిపాజిట్‌తోపాటు అదనంగా రూ.15 వేలు చెల్లించాలన్నారు. వేలంలో పాల్గొన్న వారికి రూ.15వేలు తిరిగి చెల్లించనుననట్లు తెలిపారు. డిపాజిట్‌తో పాటు రూ.20 లక్షల విలువచేసే పూచీకత్తు పత్రాలను కూడా దరఖాస్తుతో పాటు అందించాలని సూచించారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

కోడేరు: చలో పార్లమెంట్ ముట్టడిని ఏప్రిల్ 5న జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, కర్షకులు చేపట్టిన పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్, శివశంకర్, చంద్రమౌళి, శ్రీశైలం, కుర్మయ్య, బొక్కలయ్య, సుగుణమ్మ, అశోక్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్, అచ్చంపేట సాహితీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం ఆకట్టుకుంది. సనాతన ధర్మ రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని, తెలుగు సంవత్సరాది అయిన ఉగాది గొప్ప పండుగని పలువురు అన్నారు. కార్యక్రమంలో కవులు వెంకటేశ్వర శర్మ, బాల్‌నారాయణ, దామోదరశెట్టి, సుధాకరయ్య, రఘు, శ్రీధర్, రామోజీ, నాగేశ్వరరావు, బాలాజీ, బషీర్‌అహ్మద్, నర్సింహులు, సుచరిత, సాయిజ్యోతి పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ

ఉప్పునుంతల: మండలంలోని ఉప్పరిపల్లిలో మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మోపతయ్య గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశన్న, విష్ణు, మల్లేష్, ఎట్టయ్య, నిరంజన్, శేఖర్‌గౌడ్, పరుశరాం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కల్వకుర్తిరూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసం దేహదారుఢ్యం లభిస్తాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్ కోరారు. మంగళవారం కల్వకుర్తి మినీ స్టేడియంలో జరుగుతున్న కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎంపీపీ మనోహర, ఎంపీడీఓ ఆంజనేయులు, డాక్టర్ వీరమళ్ల శరత్, నిర్వాహకులు నగేష్, హరికృష్ణ, జహీర్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికట్టలో పోటీ పరీక్షల్లో పాల్గొంటున్న యువతీయువకులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన మెటీరియల్‌ను సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో మదన్‌గోపాల్, శ్రీపతి రాజు, గణేశ్, హసన్, శేఖర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కోడేరు: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ల సంఘాన్ని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెన్నకేశవులు, ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా జి.మహేష్, ప్రచార కార్యదర్శిగా సాయిరాజ్‌లతో పాటు మరికొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాము, వినోద్, షరీఫ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలి

అచ్చంపేట రూరల్: జిల్లాలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలపై చర్చించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

తెలకపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నడిగడ్డకి చెందిన ఓ దివ్యాంగుడు బర్ల అశోక్‌రెడ్డి మంగళవారం రాత్రి తెలకపల్లి నుంచి నాగర్‌కర్నూల్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండల పరిధిలోని జమిస్తాపూర్ గేట్ వద్ద బైక్ అదుపు తప్పి బస్సును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఆయనకు తలకు, పలు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు.

ముమ్మరంగా 'కంటి వెలుగు' పరీక్షలు

కందనూలు: అర్హులైన ప్రతిఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కంటివెలుగు శిబిరాన్ని మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ యాదయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు.

బిజినేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నందివడ్డెమాన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచు సుదర్శన్‌గౌడ్, వైద్య ఆరోగ్య సిబ్బంది భానుప్రియ, సుజాత, శ్రీఖర్, వెంకటమ్మ, సుగుణ ఉన్నారు.

కల్వకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కోరారు. మంగళవారం మున్సిపాలిటీలోని 22వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు శిబిరాలను ఏర్పాటు చేసి 442 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కమిషనర్ అశ్రిత్‌కుమార్, కౌన్సిలర్ బోజిరెడ్డి, నగేశ్‌గౌడ్ సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో అద్దాలు అందజేస్తున్న చైర్మన్ సత్యం

తెలకపల్లి: మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లిలో మంగళవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ సుల్తాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానకి రాంరెడ్డి పాల్గొన్నారు.



నందివడ్డెమాన్‌లో..



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన

జనచైతన్య యాత్ర పోస్టర్లు విడుదల

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు బుధవారం జనచైతన్య యాత్ర పోస్టర్లు విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ప్రజాసంఘాలు యాత్రలు చేపట్టాయన్నారు. ఇందులో భాగంగా ఈనెల 29న హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, నాయకులు తారాసింగ్, బాలపీరు, సలీం, నర్సింహ్మా, బాలీశ్వరయ్య, చంద్రునాయక్, రామకృష్ణ, మల్లేష్ తదితరులున్నారు.

కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో జనచైతన్య యాత్ర వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, బాలయ్య, బాల్‌రెడ్డి, జగన్, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో పోస్టర్లను విడుదల చేస్తున్న ఆంజనేయులు

నిఖిత మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న అఖిలపక్ష నాయకులు

అచ్చంపేట రూరల్: నిఖిత మృతిపై న్యాయ విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షకు పలువురు మద్దతు పలికి మాట్లాడారు. నిఖిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 24న అఖిలపక్షం ఆధ్వర్యంలో అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోపతయ్య, సతీష్‌మాదిగ, మంగ్యానాయక్, కాశన్నయాదవ్, నాసరయ్య, బాలాజీ, అశోక్, కాశన్న, ఓంకార్, కాశీం, మహేష్ పాల్గొన్నారు.

తాదూరు: ఈనెల 24న అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే నాగర్‌కర్నూల్ పట్టణ బంద్‌కు సహకరించాలని ఉమ్మడి జిల్లా ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ జంగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో బంద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. 7వ తరగతి చదువుతున్న నిఖితను హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. కానీ ఈ విషయమై తల్లిదండ్రులు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా వ్యక్తిగత కారణంగా ఆత్మహత్యకు పాల్పడిందని తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బుచ్చయ్య, కొత్తపల్లి వెంకటయ్య, కురుమయ్య, లక్ష్మయ్య, కాశన్న, దశరథం, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

కల్వకుర్తిరూరల్: ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు కోరారు. మంగళవారం మండలంలోని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులను కలిసి వైద్య సేవలు అందుతున్న తీరును ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్యులు సమయ పాలన పాటించాలని కోరారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు

రైతులకు అవగాహన



పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరంలో మంగళవారం వ్యవసాయ అధికారి గోవిందు, సర్పంచ్ తిరుపాటి నాగరాజు ఆధ్వర్యంలో మహిళలకు, రైతులకు ఆర్థిక అవసరాలు, నిర్వహణ, జాగ్రత్తలపై అధికారి ఎంఎస్‌ఆర్ ఆంజనేయులు వివరించారు. ఎస్ఈబీఐ సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆంజనేయులు, గోవిందు, సర్పంచ్ తిరుపాటి నాగరాజు, బాలరాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి చేయూత

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్‌లో ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధితోపాటు మైక్‌సెట్‌కు సహకరించాలని సర్పంచ్ ఎస్‌కె ఖాజా గ్రామానికి చెందిన దగడపల్లి రాంచంద్రారెడ్డికి తెలియజేశారు. ఈ మేరకు స్పందించిన ఆయన ఆంప్లిఫ్లేయర్, మైక్‌సెట్, విద్యుత్ బల్బుల నిమిత్తం రూ.65 వేలను సర్పంచ్‌కి అందజేశారు. దేవాలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అభయాంజనేయస్వామికి పూజలు

మండల కేంద్రంలోని ఆకుతోట అభయాంజనేయ స్వామి ఆలయంలో కృష్ణపక్షం పాల్గుణ మాస మంగళవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చనలు, పంచామృతాభిషేకాలు, సుంధూరలేపనం, ఆకుపూజ కార్యక్రమాలు చేపట్టినట్లుగా అర్చకులు లోకేశ్వరయ్య తెలియజేశారు.

రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ

కల్వకుర్తిరూరల్: జాతీయ ఆహారభద్రత మిషన్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తర్నికల్ రైతువేదికలో రైతులకు మినుమ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తర్నికల్ రైతు సమితి కోఆర్డినేటర్ సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ వేసవిలో మినుమ విత్తనాన్ని సాగు చేయాలనే ఆసక్తి ఉన్న రైతులకు విత్తనాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శివుడు రైతులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు వెనచర్లలో సబ్సిడీ మినుములను ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ రమేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్దండ: జాతీయ ఆహార భద్రత పథకం కింద వీబీఎన్-8 రకం సబ్సిడీపై మంజూరైన పప్పుధాన్యాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి మంజుల పంపిణీ చేశారు. మండల పరిధిలోని భైరాపూర్‌లో రైతులకు పప్పుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూపతిరెడ్డి, దార్లకుమార్, రైతుసమితి మండల అధ్యక్షుడు భాస్కర్‌రావు, ఉపసర్పంచ్ రమేష్‌గౌడ్, జైపాల్‌నాయక్, ఏఈఓ హబీబున్నిస ఉన్నారు.



వెనచర్లలో సబ్సిడీ మినుములను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్

ప్రమాదవశాత్తు మొబైల్ దుకాణం దగ్ధం



బిజినేపల్లి: మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి విద్యుదాఘాతంతో మొబైల్ దుకాణం దగ్ధం అయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని మంగనూర్ రోడ్డు మార్గంలో మహేష్ మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి దుకాణం మూసి ఇంటికి వెళ్లగా అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం చోటు చేసుకుంది. స్థానికులు గమనించి మంటలు అదుపు చేశారు. అయితే దాదాపు రెండున్నర లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

ఉపాధ్యాయ సమస్యలపై వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవీఎన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలవడం పట్ల విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజును మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందజేసి ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాడుతూ చట్టసభల్లో ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డి గెలవడం ఎంతో ఆనందంగా ఉందని, తమ సంఘంపై నమ్మకంతో ఇంతటి విజయాన్ని అందించిన ప్రతి ఉపాధ్యాయుడికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.శేఖర్, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ డాక్టర్ సురేఖ, మహిళా ఉపాధ్యక్షురాలు శారద, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



తాదూరు: మండలంలోని గోవిందాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం వెంకటరామారెడ్డి క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశారు. క్రీడా సామగ్రి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రతి విద్యార్థికి ఉపయోగపడే విధంగా వస్తువులను పంపిణీ చేస్తున్నామన్నారు. క్రీడల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్న ఉద్దేశ్యంతో సామగ్రిని అందజేస్తున్నామన్నారు. విద్యతోపాటు విద్యార్థుల అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అందజేసే పథకాలను సద్వినియోగమయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



సేంద్రియ ఎరువుల ఉపయోగాలు వివరిస్తున్న రావేఫ్ విద్యార్థినులు

నాగర్‌కర్నూల్‌రూరల్: భూమిలో రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే భూసారం పెరుగుతుందని రావేఫ్ పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినులు రైతులకు సూచించారు. సేంద్రియ ఎరువులు మొక్కల ఎదుగుదలకు తోడ్పాటునందిస్తాయని అన్నారు. పంచగవ్య తయారీ విధానం, బోడియస్ లాంటి విధానాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రావేఫ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడకి చెందిన ఎం.వెంకటస్వామి రూ.20 వేలు, బి.మాసమ్మ రూ.20 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం హర్షన్న యువసేవ నియోజకవర్గ అధ్యక్షుడు రవినాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, నాగరాజు, ఎల్లస్వామి, సురేష్, రాంబాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఏరియస్ వెంటనే ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలన్నారు. అలాగే పనిభారం, టెక్నికల్ కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం, సేఫ్టీ పరికరాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అశోక్, యూనియన్ జిల్లా నాయకుడు భీముడు, కార్మికులు కుర్మయ్య, చంద్రయ్య, వెంకటేశ్, లక్ష్మమ్మ, రాములమ్మ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఆలయ స్థలాన్ని కాపాడాలని వినతి

వెల్దండ: మండల పరిధిలోని గొల్లోనిపల్లిలో దేవాలయ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల కుల దేవత ఎల్లమ్మ దేవాలయానికి కేటాయించిన స్థలాన్ని గ్రామానికి చెందిన కోటయ్య, నాగయ్యగౌడ్ స్థలాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. దీంతో దేవాలయ నిర్మాణానికి స్థలం లేకుండా పోతుందన్నారు. కావున రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ చేసి కబ్జాకు గురవుతున్న స్థలాన్ని కాపాడాలని వారు కోరారు.

అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సామేలు, బాల్‌రాజు, ఉస్సేన్ ఉన్నారు.

ప్రతి మొక్కను రక్షించాలి

తెలకపల్లి: నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఎంపీడీఓ చెన్నమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తెలకపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను ఆమె పరిశీలించారు. ప్రతి మొక్కకు నీటిని అందించి రక్షించాలని చుట్టూ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిధిలోని గౌరారంలో వన నర్సరీని సందర్శించారు. గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగించాలని, ప్రతి గ్రామంలో కూలీలు పనులకు వచ్చే విధంగా చూడాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీఓ మల్లేశ్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ, జహంగీర్ పాల్గొన్నారు.



గౌరారంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ చెన్నమ్మ

మనీ ప్లానింగ్‌పై అవగాహన

కొల్లాపూర్: విద్యార్థులు మనీ ప్లానింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎంఎస్ఆర్ ఆంజనేయులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ కె.మల్లేశం సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్లోబల్ మనీవాక్‌లో భాగంగా ప్లాన్ యువర్ మనీ-ప్లాన్ టు యువర్ ఫ్యూచర్ అంశంపై వర్క్‌షాప్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనీ ప్లానింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫ్యూచర్ ప్లానింగ్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, స్వర్ణలత, ఉదయకుమార్, కురుమయ్య, రమేష్‌కుమార్, శివుడు, స్వామి, సోఫి, జగన్నాథ్ తదితరులున్నారు.



వర్క్‌షాపులో విద్యార్థులతో అధ్యాపకులు

ఎఫ్ఎల్ఎన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపండి



చర్లిటికాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ భాస్కర్‌రెడ్డి

తాదూరు: విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు శిక్షణ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని శిర్సవాడ, చర్లిటికాల పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలపై దృష్టి సారించి విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహణకు ఉపయోగించే వంట సామగ్రి నాణ్యతగా ఉండేవిధంగా హెచ్ఎంలు పర్యవేక్షించాలన్నారు.

పాఠశాలలో ఉగాది సంబరాలు



ఉగాది పచ్చడితో విద్యార్థులు

తాదూరు: మండలంలోని అల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉగాది ప్రత్యేకతల గురించి తెలియజేసి పచ్చని ఆకులతో తయారుచేసిన దొప్పలతో పచ్చడి, పానుకం అందజేశారు.

పరామర్శ

అచ్చంపేట రూరల్: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కోట కిషోర్ తల్లి యాదమ్మను మంగళవారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పరామర్శించారు. ఈ మేరకు యోగక్షేమాలు అడిగి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యాదగిరి, శోభ, వినయ్ పాల్గొన్నారు.